


శుక్రవారం,31 అక్టోబర్ 2025

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు




# ఏలేరు రిజర్వాయర్ వరద ఉధృతిపై.. కలెక్టర్ మెరుగైన ప్రణాళిక - నిర్వహణ



- ప్రతిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభతో, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జలాశయం పరిశీలన
- వివిధ స్థాయి అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించిన కలెక్టర్ షాణ్మోహన్
- కాలువల పరిస్థితిని బట్టి గండ్లపై ముందస్తు ప్రణాళిక
- ప్రజల్లో కలవరం..ఇళ్లను,ఆస్తులను కాపాడుకోవడానికి ఆందోళన
- వరద ఉధృతిపై కలెక్టర్ షాణ్మోహన్ అవగాహనతో అడుగులు
- విమర్శలను పక్కనపెట్టి మరి ధైర్యంగా కలెక్టర్ కార్యాలయం



ఏలేరు జలాశయం మొంథా తుఫాన్ కారణంగా వరద నీటితో నిండిపోయింది. కలెక్టర్ శ్యాన్మోహన్ వెంటనే అనేక రకాల ముందస్తు, సహాయక చర్యలు చేపట్టడంతో పాటు... గురువారం జలాశయం డ్యాం వద్దకు చేరుకుని వివిధ రకాల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మొత్తం విశ్లేషణ చేసి ప్రణాళిక బద్ధ నిర్వహణకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభతో కలిసి చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడం,కాలువల గట్లకు గండి పడకుండా పర్యవేక్షించేలా సిబ్బంది చూడడం లాంటి వాటిపై దృష్టి సారించారు కలెక్టర్ షాణ్మోహన్. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలన చేశారు. తీసుకోవాల్సిన సహాయ చర్యలపై చర్చించి ఆదేశాలు జారీచేశారు. ప్రాజెక్ట్ ,కాలువల గట్లు, ముంపు ప్రాంతాలను కలెక్టర్ షణ్మోహన్ స్వయంగా పర్యవేక్షించి పరిస్థితిని అంచనా వేశారు. వాటికి తగినట్లుగా వివిధ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

## గోకవరం మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

- వ్యవసాయ, హార్టికల్చర్ పంట నష్టం ఎన్యూమరేషన్ పనులు వేగవంతం చేయాలి
- సకాలంలో నివేదిక అందచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటల వివరాలు పూర్తి స్థాయిలో అంచనా వేసే క్రమంలో జిల్లా అధికారులు మండల, గ్రామ స్థాయి సిబ్బందితో పరస్పరసమన్వయంతో నష్టం అంచనా నివేదిక సమగ్రంగా సిద్ధం చేసి, సకాలంలో సమర్పించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియచేశారు.

- తరువాయి 2లో..

## అవగాహన ఉంటే స్ట్రోక్‌కు చెక్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** బ్రెయిన్ స్ట్రోక్‌పై ప్రజల్లో అవగాహన అవసరమని డా.కె.శివరాం గాంధీ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ షరణ్ పేర్కొన్నారు.వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా కాకినాడ అపోలో హాస్పిటల్‌లో అవేర్నెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ శివరాం గాంధీ, న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రోక్ అనగానే చాలా మంది హార్ట్‌ఎటాక్ అనుకుంటారని, స్ట్రోక్ అంటే మెదడుకు వచ్చే పోటు కూడా ఒకటి అని దీనిని, పక్షవాతం అంటారని పేర్కొన్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌పై చాలా మందికి అవగాహన లేదని, కాళ్లు, చేతులు పడిపోతేనో, మూతి వంకరపోయిన తర్వాతే ఆస్పత్రికి పరుగులు తీస్తున్నారని పేర్కొన్నారు. స్ట్రోక్ వచ్చినవారికి సకాలంలో సరైన చికిత్స అందిస్తే ప్రాణభయం ఉండదని వారు సూచించారు. దీన్నే గోల్డెన్ పీరియడ్ అంటారని పేర్కొన్నారు. స్ట్రోక్ వచ్చిన మొదటి నాలుగున్నర గంటల్లో వైద్యసేవలు అందించడం అత్యంత కీలకమన్నారు. స్ట్రోక్ లక్షణాలను గుర్తించడానికి బీఈ ఫాస్ట్ అనే సంకేతపదాన్ని గుర్తుంచుకోవాలన్ని సూచించారు. B:Balance,E:Eyes,F: Face, A:Arms,S: Speech,T:Time.వీటిలో ఏదైనాసమస్యకనబడితే వెంటనేవైద్యుని సంప్రదించాల్సిందిగా సూచించారు. ఆహారపు అలవాట్లు, మానసిక సమస్యల వల్ల బ్రెయిన్ స్ట్రోక్ పెరుగుతుందని తెలిపారు. సకాలంలో చికిత్స అందించకపోతే రోగి కోలుకోవడం కష్టమని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులో 40 సంవత్సరాలు దాటినవారికి వస్తున్నాయని, అంతేకాకుండా యువతలో కూడా అధికంగా నమోదు అవుతున్నాయని పేర్కొన్నారు.

- తరువాయి 2లో..

## ఈవీఎంల భద్రతకు చర్యలు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్అధికారులను

- తరువాయి 2లో..

# ఏలేరు రిజర్వాయర్ వరద ఉధృతిపై.. కలెక్టర్ మెరుగైన ప్రణాళిక-నిర్వహణ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** మొంథా తుఫాను కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి ఏలేరు జలాశయంలోకి భారీగా నీరు చేరడంతో గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి ఏలేరు జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలేరు జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం, ఎగువ నుంచి జలాశయంలో చేరుతున్న నీరు, దిగువకు విడుదల చేస్తున్న నీరు వివరాలు, ఏలేరు జలాశయం పరివాహక ప్రాంతంలోని కాలువల పరిస్థితిని జలాశయం ఇంజనీర్లు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా అడ్డతీగల, ఒమ్మింగి ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో పడ్డ వర్షం కారణంగా ఏలేరు జలాశయానికి అధిక సంఖ్యలో నీరు చేరిందన్నారు. దినితో జలాశయం నీటిమట్టం దాదాపుగా 22 టిఎంసి లకు చేరుకోవడంతో దిగువకు నీరు విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరోపక్క జిల్లాలో వర్షాలతో కాలువలు అన్ని నీటితో నిండుకుని ఉన్నాయన్నారు. ఏలేరు నుంచి దిగువకు నీరు విడుదల చేయడంతో కిర్లంపూడి, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట కెనాల్ వెంబడి ఉన్న రోడ్లపైకి నీరు చేరుకుందన్నారు. ఈ నీటి ప్రవాహంతో 6 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్టు ఆయన తెలిపారు. మొంథా తుఫాను కారణంగా దాదాపుగా పంట పూర్తయిన 16 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏలేరు జలాశయం నుంచి నేడు 7 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఇళ్లలోకి చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. దీనిపై రైతులు, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తలతో వ్యవహరిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ.. ఏలేరు పరివాహక ప్రాంత రైతులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జలాశయం నుంచి క్రమం క్రమంగా దిగుకు నీటిని విడుదల చేయడం జరిగుతుందన్నారు. జలాశయంలోకి ఎగువు నుంచి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ దిగువనున్న రైతులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నారన్నారన్నారు. దీని ద్వారా ఎక్కడ సమస్యలు తలెత్తుతకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు, కిర్లంపూడి.. దివిలి మీదుగా పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలోని దబ్బా కాలువ బ్రిడ్జ్ వద్ద నీటి ప్రవాహాన్ని.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి, జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.గోపీనాథ్, డీఈలు ఎ.రవికుమార్, ఎ.జనార్ధన్, కె.శ్రీకాంత్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి, సంక్షేమం





**– తణుకు, అత్తిలి ఏఎంసీ చైర్మన్లు శివ, ప్రసాద్ వెల్లడి**

**– 68 మందికి రూ.29.61 లక్షల మేర చెక్కులు అందజేత**

**తణుకు,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తణుకు నియోజవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతోందని తణుకు, అత్తిలి ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, దాసం ప్రసాద్ పేర్కొన్నారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంతోమంది ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం పొందాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అప్పటి నేతలు వాటిని బుట్ట దాఖలు చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తణుకు నియోజకవర్గంలో 68 మందికి రూ. 29.61 లక్షలు చెక్కులు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. గురువారం కూటమి కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో లేని శస్త్ర చికిత్సలకు సంబంధించి ఖర్చు చేసిన నిధులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సాయం చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల్లో 98 శాతం లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేసినట్లు వెల్లడించారు.

# లిఖితపూడి చెరువులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**– గాలింపు చర్యలను పరిశీలించిన విప్ నాయకర్,మాజీ ఎమ్మెల్యే బండారు**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని లిఖితపూడి గ్రామం (కులాయి చెరువు సమీపంలో) నివసిస్తున్న పి.సుబ్బారాయుడు కనిపించకపోవడంతో, సంబంధిత శాఖలు, పోలీసు విభాగం సంయుక్తంగా విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు స్వయంగా లిఖితపూడి గ్రామానికి చేరుకొని జరుగుతున్న గాలింపు చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

అనంతరం సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు. గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు.

ఇదిలా ఉండగా కులాయి చెరువులో సుబ్బారాయుడు మృతదేహం కనిపించింది.

ముఖం కడుక్కోవడానికి చెరువు దగ్గరకు వెళ్లి పడిపోయి మరణించి ఉంటాడని స్థానికులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

మొదటిపేజి తరువాయి

మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్వయంగా పరిశీలించారు. గురువారం గోకవరం మండలంలో పలు గ్రామాల్లో కలెక్టర్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం వివరాలు ప్రత్యక్షంగా తెలుసుకుని రైతులతో మాట్లాడారు. "పంటనష్టంగుర్తింపు పనులు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. రైతులకు సకాలంలో సహాయం అందించేందుకు నష్ట అంచనాలను అన్ని ప్రభుత్వశాఖలవిభాగాలు సమన్వయంతో పనిచేయాలి" అని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గోకవరం ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాలకారణంగా ఏర్పడినముంపు పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు. అచ్చాయిపేట కాచ్‌మెంట్ ఏరియాలో ఊర కాలువలు మూసుకుపోవడం వల్ల నీటి నిల్వసమస్యలు తలెత్తు తున్నట్లు స్థానికులు వివరించగా, కలెక్టర్ వెంటనే desiltation పనులు చేపట్టి నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపరచాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. పర్యటన నేపథ్యంలో తంటికొండ గ్రామంలో కలెక్టర్ నీటమునిగిన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్ట వివరాలు తెలుసుకున్నారు. వ్యవసాయ మరియు హార్టికల్చర్ పంటల నష్టం అంచనా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రతి ఎకరా స్థాయిలో ఖచ్చితమైన వివరాలు సేకరించి, నష్టం నివేదికను హేతుబద్ధంగా సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపావలసి ఉన్న దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా ఈ ప్రక్రియ లో వ్యవహరించాలి" అని కలెక్టర్ సూచించారు. అచ్యుతాపురం గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, వర్షాల సమయంలో గ్రామంలో నీరు నిల్వ కాకుండా ఉండేలా సక్రమ డ్రెయినేజ్ వ్యవస్థ కల్పించాలని సూచించారు. అదేవిధంగా రానా వంతెన, టానా సెంటర్ ప్రాంతాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. రాజమండ్రి–భద్రాచలం ప్రధాన రహదారి గోకవరం మీదుగా వెళ్లడం దృష్ట్యా, వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, సంబంధిత శాఖాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, డ్వామా పిడి ఏం.నాగ మహేశ్వర రావు, తహసీల్దార్ పి. రామకృష్ణ, ఎంపీడీ గోవింద్, మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరి, ఇరిగేషన్ , ఇతర శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శిరీష, రమకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన ఉంటే స్ట్రోక్‌కు చెక్

మొదటిపేజి తరువాయి

రక్తనాళాలను తిరిగి తెరవడానికి రెండు చికిత్సా ఎంపికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పక్షవాతం ప్రారంభమైన 4–5 గంటల వరకు ఇవ్వబడే థ్రోంబోలిసిస్ ఇంజెక్షన్లు, రెండవది, థ్రోంబెక్టమీ అని పేర్కొన్నారు. డాక్టర్ శివరాం గాంధీ మాట్లాడుతూ "హై బీపీ, షుగర్, స్మోకింగ్, ఒబెసిటీ వంటి సమస్యలు ఉన్నవారు స్ట్రోక్‌కు అధికంగా గురయ్యే ప్రమాదం ఉంటుంది. క్రమమైన వ్యాయామం, సరైన ఆహారం, మానసిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు" అని తెలిపారు. డా క్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రస్తుతం అపోలో హాస్పిటల్ కాకినాడలో ఆధునిక న్యూరో సదుపాయాలు, 24/7 స్ట్రోక్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయి. తక్షణ చికిత్స కోసం టెలి మెడిసిన్ మరియు రాపిడ్ రెస్పాన్స్ టీములు సిద్ధంగా ఉన్నాయి" అని వివరించారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ న్యూరో విభాగానికి చెందిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ప్యారామెడికల్ టీమ్, మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్‌జివిఆర్ మూర్తి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతకు చర్యలు

మొదటిపేజి తరువాయి

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదాము భద్రతను తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడకలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మొంథా తుఫాన్ వల్ల అన్నదాతలకు తీరని నష్టం

**– ముందస్తు చర్యలతో ప్రజలకు ఇబ్బందులు తప్పించాం**
**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరిగినప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో తీసుకున్న ముందస్తు చర్యల వల్ల సామాన్య ప్రజలకు ఎటువంటి పెద్ద ఇబ్బందులు కలగలేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. గురువారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ, పూరి గుడిసెలు, రేకుల షెడ్లు, శిథిల భవనాల్లో నివసిస్తున్నవారిని పునరావాస కేంద్రాలకు తరలించడంతో ప్రాణ నష్టం జరగలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, పరిపాలన నైపుణ్యంతో ప్రజలు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, అవసరమైన సదుపాయాలను అందజేయడం జరిగిందని చెప్పారు. అధికారులను సమాయత్తం చేయడంతో యంత్రాంగం చురుకుగా పని చేసి ప్రజల్లో అవగాహన కల్పించిందని వివరించారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు తొలగించి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు ఎదుర్కొన్న నష్టం గురించి మాట్లాడుతూ, కొత్తపేట నియోజకవర్గంలో సుమారు 10 వేల ఎకరాల్లో వరి పంట, అలాగే 1500–2000 ఎకరాల్లో అరటి, బొప్పాయి, కూరగాయలు, పూల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. ఈ నష్టానికి ప్రభుత్వం ఎకరాకు వరి పంటకు రూ.8,000, అరటికి రూ.14,000, కూరగాయలు మరియు పూలకు రూ.10,000 పరిహారం అందజేయా లని నిర్ణయించినట్లు తెలిపారు. మంగళవారం తుఫాను సంభవించగానే బుధవారం ఉదయాన్నే ముఖ్యమంత్రి స్వయంగా ఓడలరేవు ప్రాంతానికి వచ్చి పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలతో మాట్లాడినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం మనిషికి రూ.1,000, కుటుంబానికి రూ.3,000, నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం ప్రారంభించి దన్నారు. తుఫాను సమయంలో ప్రజలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే సహకారం అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజా సేవలో ముందుండి పనిచేసిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తరపున అన్ని విధాల కృషి చేస్తామని, ప్రతి నష్టపోయిన రైతుకు సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పల్లి యేసు, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, కాసా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మెర్లపాలెంలో రేషన్ డిపో ప్రారంభం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని మెర్లపాలెం గ్రామంలో నూతన రేషన్ డిపోను గురువారం గ్రామ సర్పంచ్ మెర్ల రాము, ఎంపీటీసీ మెర్ల వీరబాబు ప్రారంభించారు. గ్రామంలోని 33 నెంబర్ గల రేషన్ డీపో డీలర్ రాజీనామా చేయడంతో ఈ కాళీ ఏర్పడింది. రెవిన్యూ, సివిల్ సప్లై అధికారుల ఆదేశాలతో 33 నెంబర్ రేషన్ డీలర్‌గా దుర్గ భవాని ఎంపికయ్యారు. రేషన్ డిపో ప్రారంభోత్సవంలో ఎం.నాగరాజు, ఎం.లక్ష్మీపతి, ఆర్.అశోక్, జి.రామకృష్ణ, పి.నాగ రాజు, ఎన్.చంద్రరాజు, జె.నాగరాజు, సన్నపు గుణభూషణం, ఇర్లపాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలుకు తెదేపాకు అండగా ఉంటుంది

**– ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం కట్టుంగాకు చెందిన తెదేపా కార్యకర్త వందే విజయకుమారి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం రావులపాలెం క్యాంపు కార్యాల యంలో విజయకుమారి భర్త వందే రమేష్‌బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చి నా పార్టీ ఎల్లప్పుడూ అండగా,ఆసరాగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.

# మత్స్యకారుల ప్రాణాలకు మృత్యువుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే నిర్మించండి





**– సముద్రంలో గల్లంతై మృతి చెందిన సాయి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి – సిపిఐ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో బీచ్ రోడ్ లో కుంభాభిషేకం గుడి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మత్స్యకారుల ఉదయం 6 గంటల నుండి రహదారుల దిగ్బంధించి ఆందోళన చేయడం జరిగింది. మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి తరబడి మత్స్యకారులు జీవనోపాధి చేపల వేటకు వెళ్లడం అని. వారు తెల్లవారుజామునుండే వేటకు వెళ్లే సమయంలో బోట్ల నుండి వెళ్లేటప్పుడు కుంభాభిషేకం గుడి వద్దనున్న బ్రిడ్జి కింద నుంచి వెళ్తుండగా బ్రిడ్జి హైట్ నిర్మాణం తక్కువగా ఉండడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి బోట్లు గుద్దుకుని కార్మికుల కిందపడి మృతి చెందుతున్నారని, కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అనేకసార్లు ప్రజాప్రతినిధులకి తెలియచేసిన పట్టించుకోలేదని ఆయన అన్నారు. బ్రిడ్జి కింద నుండి వెళ్లే సందర్భంలో ఇరుకుసందుగా ఉండటం వల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, తుఫానులు, వర్షాలు వచ్చేటప్పుడు ఇంకా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని బ్రిడ్జి నిర్మాణాన్ని విశాలంగా మార్చాలని ప్రమాదాలని అరికట్టాలని, మత్స్యకారులను ఆదుకోవాలని ప్రసాద్ అన్నారు. మత్స్య కార గంగపుత్రులు చేపల వేట మాత్రమే తెలుసు అని రాజకీయాలు రావని తమ మత్స్యకారులంతా ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ఆవేదనలో ఈ నిరసన తెలియజేస్తున్నారని ఈ నిరసనలో ఏ రాజకీయ ప్రమేయాలు లేవని నూతన బ్రిడ్జి నిర్మాణం జరిగే వరకు మత్స్యకారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. మత్స్యకార గంగపుత్రులకు ప్రజాప్రతినిధులు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతను పూర్తిచేసి మత్స్యకారుల ప్రమాదాల నుండి కాపాడాలని కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. మొంథ తుఫాను కారణ ంగా గల్లంతయి మృతి చెందిన సాయి కుటుంబాన్ని ఆదుకొని ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం మత్స్యకారుల చేస్తున్న ఆందోళన నిరసనకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు విచ్చేసి బ్రిడ్జి నిర్మాణం సెలక్షన్ అయిందని, ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని నవంబర్లో ప్రారంభిస్తామని బ్రిడ్జి పూర్తి చేసేందుకు నేను చొరవ తీసుకుంటానని మత్స్యకారులకు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే హామీతో మత్స్యకారులు నిరసన విరమింపచేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్, ప్రసాద్, రాజు, లోవా, కుమార్, బద్రి, సింహాద్రి, కిరణ్, సాంబయ్య, యోహాను, మోసే తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో మృతి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం

**– శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కర్నూలు వద్ద వి కావేరి బస్సు దగ్ధమైన ఘటనలో మృతి చెందిన రావులపాలెంకి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు గురువారం పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి భార్య, కుమారుడు, కుమార్తెలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# 44వ ఐడిఏ రాష్ట్ర స్థాయి దంత వైద్య సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీ సత్య దంత వైద్యశాలలో, ఈ సంవత్సరం నవంబర్ నెలలో 21, 22, 23 తేదీలలో విజయనగరంలో జరుగు ఐడిఏ రాష్ట్ర స్థాయి దంత వైద్య సదస్సు గోడ పత్రికను డా. గోరంట్ల సతీష్ బాబు, డా. సుధాకర్ నాయుడుతో కలిసి డా. అద్దాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా గోరంట్ల మాట్లాడుతూ దంత వైద్యులు తమ వృత్తిలో అధునాతన జ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి రాష్ట్ర స్థాయి సదస్సులు చాలా ముఖ్యమైన వేదికలనీ, దంత వైద్యంలో వస్తున్న ఆధునిక వైద్య పద్ధతులు, డిజిటల్ డెంటిస్ట్రీ మరియు కొత్త పరికరాల గురించి తెలుసుకోవచ్చునీ అన్నారు. ఈ సంవత్సరం మా విజయనగరం ఐడిఏ శాఖ నిర్వహించటం ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ సదస్సుకు వచ్చే ప్రతీ ఒక్కరికి ఎప్పటికీ గుర్తుండిపోయేలా అద్భుతమైన మా విజయనగరం సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

డా. సుధాకర్ నాయుడు మాట్లాడుతూ దంత వైద్య రంగంలో అత్యంత అనుభవం కలిగిన నిపుణులు మరియు వక్తలు ఇచ్చే ఉపన్యాసాలు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా ఎంతో నేర్చుకోవచ్చునీ, అలాగే రాష్ట్రంలోని ఇతర దంత వైద్యులు, అధ్యాపకులు, మరియు స్పెషలిస్టులతో సంబంధాలు ఏర్పరచుకోవచ్చనీ తెలిపారు. హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లలో పాల్గొనడం ద్వారా ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని, క్లినిక్ నిర్వహణ, రోగుల కమ్యూనికేషన్, మరియు మార్కెటింగ్ వంటి అంశాలపై విలువైన చిట్కాలు లభిస్తాయని, ప్రముఖ దంత వైద్య ఉత్పత్తుల కంపెనీలు తమ తాజా పరికరాలు, మెటీరియల్స్ మరియు సాఫ్ట్‌వేర్‌లను ప్రదర్శిస్తాయని, వాటిని నేరుగా చూసి, వాటి గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా. అద్దాల మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సదస్సులు దంత వైద్యులకు నాణ్యమైన విద్య మరియు వృత్తిపరమైన వృద్ధికి దోహదపడతాయని, తద్వారా వారు రోగులకు మరింత మెరుగైన సేవలను అందించగలుగుతారని అన్నారు. మన దైనందిక జీవనంలో వృత్తిపరమైన దినచర్య నుంచి కాస్త సమయం ఈ సదస్సు కు కేటాయించాలని, తద్వారా మానసిక ఉల్లాసం మరియు ఆటవిడుపు ఉంటుంది అని అన్నారు. మన రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో దంత వైద్యులు హాజరు కావాలని ఆకాక్షించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఏ సభ్యులు డా. వి.వి.రావు, డా.రఘురామ్, డా.సిరాజ్, డా.కృష్ణ మోహన్, డా. పద్మా వతి, డా.శ్రీవల్లి, డా.దీప, డా.సువర్ణ, డా.మూర్తి మరియు విజయనగరం దంత వైద్యులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 17న ఐక్యతా ర్యాలీ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ మై భారత్ కాకినాడ ఆధ్వర్యంలో నవంబర్ 17న ఉక్కుమనిషిగా పిలవబడే, భారతదేశాన్ని ఒక ఐక్యత వేదికగా కలిపిన మహానుభావుడు దేశభక్తుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఐక్యత ర్యాలీకి సంబంధించిన ప్రెస్‌మీట్ మై భారత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టీ.గోపి మాటలాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఐక్యత పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఈ పాదయాత్ర టౌన్ రైల్వేస్టేషన్ నుండి ప్రారంభం అయి మహిళా డిగ్రీ కలశాల వరకు ఉంటుంది ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం యువతని ఐక్యం చేయడం మరియు యువతలో దేశభక్తిని నింపడం అని అన్నారు. ఈ పాదయాత్రలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ శ్రీనివాస్ మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ జెఎన్టీయుకె




శ్యామ్ మరియు ప్రోగ్రామ్ కన్వీనర్లు పాపారావు, సాయికుమార్ మరియు వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెకు రూ.2.81 కోట్ల విలువైన పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ (మీఐట్) ఆధ్వర్యంలో, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే)కి రూ.2.81 కోట్లు విలువైన పరిశోధనా ప్రాజెక్ట్‌ను మంజూరు చేసింది. »»AI-Driven Solution for Automation of Incident Response and Remediation»» అనే శీర్షికతో ఈ ప్రాజెక్ట్ రెండు సంవత్సరాల వ్యవధిలో అమలు కానుంది. ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యం సైబర్ ముప్పులను గుర్తించడం, వాటి నివారణలో ఆటోమేషన్ సాధించడం, మరియు దేశీయ డిజిటల్ భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం కోసం కృత్రిమ మేధస్సు (Artificial Intelligence) ఆధారిత రూపకల్పనను అభివృద్ధి చేయడం.

ఈ ప్రాజెక్ట్‌కు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఏ.ఎస్.ఎన్. చక్రవర్తి ప్రధాన పరిశోధకుడిగా (Principal Investigator), డాక్టర్ టి. శివరామకృష్ణ సహ పరిశోధకుడిగా (Co-Principal Investigator) వ్యవహరిస్తారు. ఈ బృందం దేశంలోని సైబర్ సెక్యూరిటీ సంస్థలతో సమన్వయం సాధించి, ఈ ప్రాజెక్ట్ ఫలితాలు జాతీయ భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండేలా పనిచేయ నుంది. ఈ సందర్భంగా జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకుడు మరియు సహ పరిశోధకుడిని అభినందించారు.

వారు మాట్లాడుతూ, "ఇలాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు జేఎన్‌టీయూకేకు సాంకేతిక పరిశోధన రంగంలో మరింత గుర్తింపు తీసుకువస్తాయి. అలాగే దేశ సైబర్ భద్రతా మిషన్‌కు విశేషంగా తోడ్పడతాయి" అని అన్నారు.

# ప్రత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు కోరారు. రామారావు గురువారం లోదొడ్డి పంచాయతీలో లోదొడ్డి, పూదేదు, కొత్త పూదేడు, పాకవెల్లి, కేశవరం గ్రామల్లో పర్యటించారు. లోదొడ్డిలో పాఠశాల,పంట పొలాలను సందర్శిం చారు. గత 3 రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టమేమైనా వాటిల్లిందని రైతులను, పంచాయితీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కేశవరం గ్రామంలో శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామారావు, వార్డ్ సభ్యులు జర్త రాజు మాట్లాడుతూ,తుఫాన్ మూడు రోజులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితి అడిగి తెలుసుకోని తగు సూచనలు చేయడం జరిగిందని ఇల్లులు సంబంధించి పంచాయతీలో ఎటువంటి ప్రమాదాలు జరగలేదన్నారు. పంట పొలాలు,ప్రత్తి కొంతమేర నష్టపోవడం జరిగిందనన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల సహాయ కార్యదర్శి వెలుసూరి సత్యనారాయణ, మణుగుల రాజబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజ పాల్గొన్నారు.

# "తుఫాన్"కి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన కన్నబాబు

**– అధైర్య పడొద్దు అని రైతులకు భరోసా**



**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ :** కరప మండలంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు యండమూరు, జి.భావవరం మరియు సిరిపురం గ్రామాలలో పర్యటించి, మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా కన్నబాబు అక్కడి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుంది అని, చేతికి వచ్చిన పంట నీటి పాలు అవ్వడం, అన్నం పెట్టే రైతన్నకు ఈ తుఫాన్ తీవ్ర విషాదం మిగిల్చిందని, రైతులందరూ ధైర్యంగా ఉండాలని అధైర్యపడద్దని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# తుఫాన్ బాధిత కుటుంబాలకు సహాయం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో నిరాశ్ర యులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ప్రతీ కుటుంబానికి 25 కెజిల బియ్యం, కెజి పంచదార, కెజి కందిపప్పు, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలిపారు. అలాగే బాధిత కుటుంబాలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సహాయంకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, పునరావస కేంద్రాలకు వచ్చి అక్కడే ఆవాసం ఉన్నవార్కి నగదు అందజేస్తారని, తహశీల్దార్ తెలిపారు. మండలంలో 105 కుటుంబాలకు పునరావస కేంద్రా లలో ఆశ్రయం పొందినట్లు తహశీల్దార్ తెలిపారు.

# ఆదివాసీలు ఉద్యమానికి సిద్ధం కావాలి

**– ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పిలుపు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఆదివాసీ చట్టాలకు రక్షణ కరువైందని, హక్కులు అందని ద్రాక్షగా మిగిలిపోతున్నాయని, ఎన్నికలకు ముందు జీవో నెంబర్ 3 పై , రంపచోడవరం ఆదివాసీ జిల్లా చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు హామీలను విస్మరించి ఆదివాసులకు ద్రోహం చేయడం జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మండిపడ్డారు. గురువారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశం రంపచోడవరం కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను అమలు చేయడంలో విఫలం అవుతున్నాయని ముఖ్యంగా అధికారంలోకి రాగానే జీవో నెంబర్ త్రీ కి ప్రత్యామ్నాయంగా చట్టాన్ని తీసుకువచ్చి ఏజెన్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసులకు ఇస్తానని మాట ఇచ్చి ఆదివాసీలను ముంచారన్నారు. అంతేకాక అధికారంలోకి రాగానే ప్రత్యేకంగా రంపచోడవరం జిల్లా ఇస్తానని ఆదివాసులు నమ్మించి ఇప్పుడు ఉన్న ఆదివాసి జిల్లా ( అల్లూరి సీతారామరాజుజిల్లా) ని లేకుండా చేసే కుట్రలు సాగుతున్నాయని, ఈ విషయాన్ని ఆదివాసీలు తెలుసుకొని ప్రభుత్వ చేస్తున్నటువంటి కుట్రని తిప్పి కొట్టాలని ఆయన ఆదివాసులు పిలుపునిచ్చారు. రంపచోడవరం నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపే కుట్రని తిప్పి కొడతామని, ప్రభుత్వం చేస్తున్న ఈ ఆదివాసి వ్యతిరేక విధానాలకు ఆదివాసులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. అసలు రంపచోడవరం నియోజకవర్గంలో ఆదివాసీ ప్రజల అభిప్రాయ సేకరణ చేయకుండా మంత్రివర్గ ఉప సంఘం తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ఎలా నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం చేతిలో ఉంటే ఏమైనా చేస్తారా? అని ఆయన మండిపడ్డారు. ఆదివాసీల పోరాటం ఫలితంగా బ్రిటిష్ పాలకులు ఇచ్చిన ప్రత్యేక ఆదివాసి చట్టాలు, రాజ్యాంగం ద్వారా ఆదివాసీలకు వచ్చిన ప్రత్యేక హక్కులు తప్ప ప్రత్యేకంగా ఈ పాలకులు ఆదివాసిల కోసం తెచ్చిన చట్టాలు ఏమున్నాయి అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని అన్నారు. ఆదివాసులను కేవలం మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్ప ఆదివాసులకు ఉన్న ప్రత్యేక రాజ్యాంగ చట్టాలను అమలు చేయడంలో ఈ పాలకులు విఫలం అవుతున్నారని ఆయన ఆరోపించారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేకి ఆదివాసీల సమస్యలు ఎందుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. సరైన వైద్యం అందక ప్రజలు మరణిస్తున్న పట్టించుకోవడం లేదని, ఏజెన్సీ చట్టాల అమలు కాక ఆదివాసులకు హక్కులు దూరం అవుతున్న, ఉద్యోగులు రాకపోయినా పట్టించుకోవడం లేదని, మరోపక్క ఆదివాసి జిల్లాగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాని ముక్కలు చేసి అసలు అల్లూరి జిల్లానే లేకుండా ఏజెన్సీ ప్రాంతాలన్నిటిని అటు పాడేరు డివిజన్ని ఇటు రంపచోడవరం చింతూరు డివిజన్ని మైదాన ప్రాంతాల్లో కలిపే కుట్రలు సాగుతున్నా ప్రభుత్వంలో ఉన్న ఆదివాసి ప్రజాప్రతినిధులకు ఎందుకు అర్థం కావటం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి చట్టాలకన్నా, ఆదివాసి హక్కుల కన్నా పార్టీనే ముఖ్యం అనుకుంటే రాబోయే ఎన్నికల్లో ఎస్టీ రిజర్వేషన్‌తో రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే వారికి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. రంపచోడవరం జిల్లా సాధ్యం కానప్పుడు యధావిధిగా అల్లూరి జిల్లాలోనే ఉంచాలి గాని కొత్తగా తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని చూడటం దుర్మార్గమైన చర్యని కావున ఆదివాసీల అందరు ఈ విషయంపై మేల్కొని అల్లూరి జిల్లాను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

వచ్చే నెల 3 తేదీ సోమవారం నాడు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిరక్షణకై, మరియు రంపచోడవరం నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో కలిపే ప్రభుత్వ కుట్రకు తిప్పి కొట్టడానికి ఆదివాసి ప్రజానీకంతో రంపచోడవరంలో భవిష్యత్ కార్యాచరణ దశలవారి ఉద్యమ కార్యాచరణ కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఉద్యమ ప్రణాళికను పకటించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, నాయకులు కలముల ప్రసాద్ దొర, జోగి రాజు, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : మొంథా తుఫాన్ కారణంగా కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో గురువారం తుఫాన్ బాధితులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు కూటమి నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో ఎప్పటికప్పుడు మన ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం ప్రతిక్షణం సముద్ర తీరం వద్ద పర్యటించాలని అదేవిధంగా మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ ఎప్పటికప్పుడు వాళ్లకు చెప్పేవారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా తుఫాను వచ్చిన సమయంలో ఇటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని అది ఓన్లీ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీళ్ళ ముగ్గురికి మత్స్యకారులంటే ఎంతో అభిమానం అని, కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని విధాల లబ్ది జరుగుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు; మిగతా వారికి 25 కేజీల బియ్యం చొప్పున ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెండం దొరబాబు, సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సురాడ రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, సత్తానంద రెడ్డి, జనసేన నాయకులు, సర్పంచులు ఉమ్మడి జాను, నక్క మణికంఠ, మరియు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# తుఫానుకు దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన వ్యవసాయ శాఖ



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్ ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో తుపానుకి నష్టపోయిన వరి పొలాలను గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రైతుల తో మాట్లాడుతూనీరు నిల్వవున్న పంట పొలాలలో వెంటనే నీటిని బయటికి తోడి వేయాలని,తడిచిన వెన్నుల్లో గింజలు మొలకరకుండా 5% కళ్ళు ఉప్పు ను అంటే 5 కిలోల ఉప్పును 100 లీటర్ల నీటికి కలిపి పిచకరి చేయాలనీ తగు సూచనలు ను అంద చేశారు, ఈ కార్యక్రమం లోమండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, పెంటకోట శ్రీధర్, ఈశ్వర్ రావు , వడ్డీ నాగదుర్గ రైతులు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

# దబ్బకాలువ బ్రిడ్జి వద్ద ఏలేరు వరద ప్రవాహంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షాన్మోహన్

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామం వద్ద గల ఏలేరు దబ్బ కాలువ బ్రిడ్జి వద్ద గురువారం కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్ ఏలేరు వరద ప్రవాహం పరిశీలించి, రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏలేరు జలాశయంలో ప్రస్తుతం నీటి మట్టం ఎగువ నుంచి జలాశయంలో చేరుతున్న నీరు, దిగువకు విడుదల చేస్తున్న నీటి వివరాలు పరివాహక ప్రాంతాంలోని కాలువల పరిస్థితిని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్మోహన్ తెలుపుతూ మొంథా తుఫాన్ కారణంగా ఏలేరు జలాశయంలో నీటి మట్టం దాదాపు 22 టిఎంసిలకు చేరుకోవడంతో దిగువకు నీటిని విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరో పక్క జిల్లాలో వర్షాలతో కాలువలన్ని నీటితో నిండిపోవడంతో





ఏలేరు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో కిర్లంపూడి, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట కెనాల్ వెంబడి ఉన్న రోడ్లపైకి నీరు చేరుకుందన్నారు. దాదాపుగా పంట పూర్తి అయిన 16వేల హెక్టారులలో పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచానా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏలేరు నీటిని 7వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం నేపధ్యంలో ఇళ్ళల్లోకి నీరు చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. దీనిపై రైతులు, ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ షాన్మోహన్ తెలిపారు. ఈయన వెంట రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**– వైస్‌ఛైర్మన్ నెక్కంటి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** అధికారులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ సూచించారు. గురు వారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అనంతరం కౌన్సిల్ అజెండాలోని పలు అంశాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. దీనితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలో సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, మున్సిపల్ డిఇ ప్రకాశరావు, ఆర్వో అచ్యుతరాజు, మున్సిపల్ టిపిఒ చింతా ఫణికుమార్, ఏఇలు పి.వి.సుధాకర్, ఉమామహేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర్, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి గృహం లక్ష్యంగా - ప్రభుత్వం సంకల్ప బద్ధంగా ముందుకు

**- కలెక్టరేట్‌లో డైరెక్టర్ ప్రియా సౌజన్య సమీక్ష**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి స్వంత గృహం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోందనీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా హౌసింగ్ ప్రధాన అధికారి కార్యాలయాన్ని సందర్శించి, గృహ నిర్మాణ సంస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. బుజ్జి మరియు జిల్లా హౌసింగ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జిల్లాలో జరుగుతున్న గృహనిర్మాణ కార్యక్రమాలపై సమగ్ర వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రియా సౌజన్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ (2.0) పథకం ద్వారా గృహనిర్మాణం వేగవంతం చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్రము మరియు రాష్ట్రం కలిసి పేదల సంక్షేమం దిశగా ఈ పథకం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ ప్రాంతంలోని గృహనిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాలు లేదా గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుల ద్వారా ఆవాస్ ప్లస్ యాప్‌లో దరఖాస్తులు సమర్పించ వచ్చని ప్రియా సౌజన్య వివరించారు. జిల్లాలో మూడు లక్షల గృహ ప్రవేశాలు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గృహనిర్మాణం పేదల జీవన ప్రమాణాలను మార్చే దిశగా పెద్ద మలుపు తీసుకు వస్తుందని పేర్కొన్నారు.

జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన మూడు లక్షల గృహప్రవేశాల లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని హౌసింగ్ శాఖ వేగవంతంగా చర్యలు కొనసాగిస్తోందనీ జిల్లా హౌసింగ్ అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ బుజ్జి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,794 గృహాల లక్ష్యానికి 7,394 గృహాలు పూర్తై 69 శాతం పురోగతి సాధించామని తెలిపారు. మిగిలిన 3,400 గృహాలను నవంబర్ చివరినాటికి పూర్తి చేయడానికి అన్ని నియోజకవర్గాల హౌసింగ్ ఇంజనీర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. బుజ్జి, కార్య నిర్వాహక ఇంజనీర్ సి. హెచ్. వేణుగోపాలస్వామి (కొవ్వూరు డివిజన్), రాష్ట్ర హౌసింగ్ జేఏసీ అధ్యక్షులు కె. ఎస్. చక్రవర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కృంగిపోయిన కల్వర్ట్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**- తుఫాన్ వల్ల డామేజ్ అయిన కల్వర్టు చప్టాలను పరిశీలించిన టిడిపి నాయకులు**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** జడ్డంగి, మారేడుబాక పంచాయతీ పరిధిలోని కృంగిపోయిన కల్వర్ట్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ సొసైటీ, మండల టిడిపి అధ్యక్షులు గనజాల తాతారావు అన్నారు. ముంథా తుఫాన్ వల్ల మండలంలో కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు డ్యామేజ్ అయిన కల్వర్టు, చప్టాలను గురువారంతెలుగుదేశంపార్టీ నాయకులు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, కంటపురెడ్డి వీరబాబు, గణజాల మల్లిఖార్జున పరిశీలించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఉర్లాకులపాడు గ్రామము నుండి జి శరభవరం వెళ్ళే రోడ్డులో చప్టా ముందే కొద్దిగా డ్యామాజ్ లో ఉంది. ఈ తుఫాన్ కు మరింత కృంగిపోయింది. అదే విధంగా జడ్డంగి సచివాలయం దగ్గరలో దుర్గ గుడికి ప్రక్కన మడేరు ఆనకట్ట ఎడమ కాలువపై రేవటిపాలెం పోవు రోడ్డు కల్వర్టు డ్యామేజ్ అయ్యింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. తాత్కాలిక రాకపోకలకు గానూ ఇసుక ట్రాక్టర్ వాళ్లు మట్టి వేసేయడం వల్ల రోడ్డు ఎత్తు అయి కల్వర్టు డ్యామేజ్ అవుతుంది. స్లాబ్ బాగానే ఉంది. అటు ఇటు మట్టి తీసేసి బలమైన మట్టి లేదా కాంక్రీట్‌తో ఎప్రోచ్ వేయాల్సి ఉంటుంది. ఈ రెండు ప్రాంతాల్లో కల్వర్టు నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుచున్నారు. అలానే పొంగిపొర్లుతున్న కాలువలు పరిశీలించి మరో రెండు రోజులు వాగుల నీటిఉధృతి ప్రభావం ఉంటుందనీ ప్రజలు ఏ ఒక్కరూ వాగులు దాటవద్దని కోరడమైనదని ఎక్స్ మండలటిడిపి, సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు అన్నారు.

# కొండ వాగులు పొంగితే.. గిరిజన గ్రామాలకు రాకపోకలు బంద్





**- వంతెనలు నిర్మించాలని గిరిజనులు వినతి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసి కొండవాగులు పొంగితే గిరిజన గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడుతుంది. తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో గిరిజన ప్రాంతంలో వందలాది గ్రామాల మధ్య కొండవాగులు పొంగి ప్రజలు రాకపోకలు సాగించడం ఇబ్బందిగా మారింది. ఎన్నో దశాబ్దాలుగా గిరిజన ప్రాంతంలో ఇటువంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కొండవాగులపై వంతెనలు, కల్వర్టులు నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపించకపోవడంతో ఇప్పటికీ వందలాది గ్రామాల ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. దేవీపట్నం మండలంలో గతమూడురోజులుగా కురిసిన భారీ వర్షానికి వి.రామన్నపాలెం పంచాయతీలో గుంపెనపల్లి, లక్ష్మీపురం గ్రామాల ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రెండు రోజుల నుండి కురిసిన వర్షానికి చుట్టు ప్రక్కల కాలువలు పొంగి వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఒకప్రక్క ఈదురు గాలులు, మరో పక్క కుండపోత వర్షానికి స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్రామం లో ఉన్న కాలువలు ఒక్కసారిగా పొంగిలోతట్టు ప్రాంతంలో ఉన్న గ్రామాలను చుట్టుముట్టడంతో గుంపెనపల్లి లక్ష్మీపురం గ్రామాలు భయాందోళనలో చిక్కుకున్నాయి. రెండు రోజులు బిక్కుబిక్కుమంటూ చిన్నారులతో భయం గుప్పెట్లో ఉన్న ప్రజలు ఉన్నారు. తుఫాను వెళ్ళిపోయినా ప్రజలకు వర్షాలు ఉలిక్కిపడేలా చేసాయి. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని గుంపునపల్లి, లక్ష్మీపురం గ్రామస్తులకు నిత్యవసర సరుకులు, ఆహారం చిన్న పిల్లలకు పాలు ప్యాకెట్లు అందజేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "పాలూరి కృష్ణవేణి"కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "పాలూరి కృష్ణవేణి " వి.ఐ.టి. ఏ.పి. యూనివర్సిటీ అమరావతి నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్స లర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా.ఆశిష్ గుప్తా నేతృత్వంలోని "పాలూరి కృష్ణవేణి " సమర్పించిన "థీసిస్ శీర్షిక: " ఏ.డీప్ లెర్నింగ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఆసిన్ క్లాసిఫికేషన్ యూజింగ్ ఎన్ సెంబిల్ అండ్ హైబ్రిడ్ సి.ఎన్.ఎన్. మోడల్స్ విత్ సపోర్టింగ్ ఎక్స్ ఏ ఐ అండ్ ఆప్టిమైజేషన్ " అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా."పాలూరి కృష్ణవేణి" భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, విభాగాధిపతి. డా. జి. శ్రీదేవి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా "పాలూరి కృష్ణవేణి"కు అభినందనలు తెలిపారు.

## వికాస ఆధ్వర్యంలో - నవంబర్ 1న జాబ్ మేళా

**- కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** "వికాస" ఆధ్వర్యంలో నవంబర్ 1 వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని "వికాస కార్యాలయం" (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అర్హులైన అభ్యర్థులుకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు . ఎంపికైన వారికి నెలకు రూ.10,000/- నుండి రూ.25, 000/- వరకు వేతనం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల ప్రకారం అందజేయబడతాయి.

ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజరు కావాలనీ వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.. లచ్చా రావు కోరారు. మరిన్ని వివరాల కోసం : 7660823903లేదా వెబ్‌సైట్ : www.vikasajobs.com ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవాలనీ తెలియ చేసారు.

## వరి పంట నష్టపోయిన పొలాలని పరిశీలించిన అధికార్లు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి వి.మురళిధర్ వరి పంట నష్టపోయిన పొలాలని గురువారం పరిశీలించడం జరిగింది ఉండూరు, జగ్గం గారి పేట, వేట పాలెం, జిమెడపాడు, భీమవరం ఈ గ్రామంలో పర్యటించడం జరిగింది ఇంతవరకు ప్రాథమికంగా వరి పంట నష్టపోయిన ఏరియా 12,855 ఎకరాలు ప్రాథమికంగా గుర్తించడం జరిగింది. ఎనుమరేషన్ కూడా అంటే పంట నష్టం నమోదు కూడా ఈరోజు నుంచి మొదలుపెట్టడం జరిగింది. రైతుకు పంట నష్టం యొక్క విధివిధానాలు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేట్లపాలెం నుంచి రామకృష్ణ గారు జి మేడపాడు నుంచి రవిగారు ఉండూరు నుండీ పేపకాయల సుబ్బారావు రైతు సోదరులందరూ రూప కమల వాూాలు పార్టిసిపేట్ చేయడం జరిగింది

# వాటర్ షేడ్ పనులు సందర్శించిన ఇండస్ బ్యాంకు ప్రతినిధులు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారేడుమిల్లి మండలంలో డి.వి కోట, వైదపూడి, గుర్రమామిడి గ్రామాలలో జరిగిన కొత్త చెరువు నిర్మాణం, రాతి కట్టడాలు, మట్టి, నీటి సంరక్షణ చర్యలు వంటి కార్యక్రమాలు ఇండస్ బ్యాంకు ముంబాయి నుండి వచ్చిన ప్రతినిధి అక్లాక్ ఖాన్ గురువారం సందర్శించారు. మారేడుమిల్లి మండలంలో మైరాడా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇండస్ బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఇవి కాకుండా వ్యవసాయానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయం ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, గ్రావిటీ డ్రిప్, పెరటి తోటలు ఇండస్ బ్యాంకు ప్రతినిధి అక్లాక్ ఖాన్ సందర్శించారు. కాగా మహిళలకు పంపిణీ చేయబడ్డ సోలార్ లాంతర్లు, పొగరాని పొయ్యిలు పరిశీలించారు. ప్రతి గ్రామంలో లబ్ధిదారులతో మాట్లాడి వారికి జరిగిన లబ్ధి, ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ఉదయం డివి కోట సచివాలయంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి మైరాడా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. మూడు సంవత్సరాల పాటు దాదాపు నాలుగు కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టు అమలు జరుగుతుందని వివరించారు. ఇండస్ బ్యాంకు ప్రతినిధి అక్లాక్ ఖాన్ ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టవచ్చని ఆయన తెలిపారు. అనంతరం రంపచోడవరంలోని మైరాడా కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందితో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైరాడా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, డాక్యుమెంటేషన్ ఆఫీసర్ రామాంజనేయులు, ఇంజనీర్ కిరణ్, కోఆర్డినేటర్ బాలకృష్ణ, డివి కోట, వైదపూడి గుర్రమామిడి వాటర్ షెడ్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ నృత్యంలో అక్కచెల్లిలకు కళాపురస్కార్ అవార్డులు...






**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** కడియం గ్రామానికి చెందిన మామిడిపల్లి జనార్ధన్ ప్రసాద్, భార్గవి దంపతుల కుమార్తెలు నిత్య శ్రీవల్లి ,దివ్యశ్రీ గంగ శాస్త్రీయ నృత్యంలో చూపిన ప్రతిభకి కళాపురస్కార్ అవార్డులు పొందారు. ఈ చిన్నారులు రాధాకృష్ణ కళాక్షేత్రం ధవళేశ్వరంలో గురువులైన జి వి నారాయణ,ఉమా జయశ్రీ , లక్ష్మీ దీపిక దగ్గర నృత్యంలో శిక్షణ పొందుతున్నారు. త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో శ్రీ రాధాకృష్ణ కళా క్షేత్ర, భారతయువ సేవా సంగ్ సింధు భైరవి కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు కళాపురస్కార్ అవార్డులు బుధవారం ప్రధానం చేసారు. ప్రాచీన కళా కేంద్రం చండీగఢ్ యూనివర్సిటీ నుండి శాస్త్రీయ నృత్యంలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు ఈ అవార్డులు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలియచేసారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ టీవీ నటుడు అనిల్ అల్లం మాట్లాడుతూ శాస్త్రీయ నృత్యంలో ఎంతో కృషి చేస్తే ఇటువంటి ప్రదర్శనలు చేయడం జరుగుతుందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో భరద్వాజ్, బాలకృష్ణన్ ప్రశాంత్ జీ, రాజశేఖర్ నూకరాజు, గోవిందు, నారాయణ, షేక్ షా వల్లీ , రాజీవ్ గాంధీ, వరలక్ష్మీ, దుర్గాప్రసాదరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ చిన్నారులు గతంలో అన్నవరం యాదాద్రి, శ్రీ శైలం వంటి అన్ని ప్రముఖ దేవాలయాలలో నృత్య ప్రదర్శన చేశారు. ఈ చిన్నారులను పలువురు అభినందించారు.

# మొంథా తుఫాన్ బాధితులకు జనసేపార్టీ ఆర్థిక సహాయం




**శంఖవరం,మేజర్‌న్యూస్ :** ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం కొండగొరంపేట, కత్తిపూడి గ్రామాలలో మొంథా తుఫాన్ బారీ వర్షం కారణంగా నివాసగృహాలు కూలిపోయిన బాధితులకు ఈ రోజు ఉదయం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశానుసారం ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేననాయకులు, విజయవాడ రైల్వే డివిజన్ వినియోగదారుల సలహామండల సభ్యులు గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యం లో మండపం పంచాయితీ కొండగొరంపేట గ్రామ నందు మొంథా తుఫాను కారణంగా ఇల్లు కూలిపోయి ఇంట్లో అద్దెకు ఉంటున్నా చాగంటి రాజలక్ష్మిసత్యనారాయణ సర్వస్వం కోల్పోయిన చాగంటి రాజలక్ష్మిసత్యనారాయణ దంపతులను కలిసి ఆర్థికసహాయం చేస్తూ 26 కేజీల బియ్యం గ్రామ జనసేన నాయకుల సమక్షంలో పంపణీ చేశారు. మండపం గ్రామంలో సిద్దాంతపు సత్తిబాబు పూరిపాక పూర్తిగా శిధిలమైనది.సిద్దాంతపు సత్తిబాబు కలిసి ఆర్థికసహాయం చేస్తూ 26 కేజీల బియ్యం మండపం గ్రామ జనసేననాయకుల సమక్షంలో పంపణీ చేశారు.అనంతరం కత్తిపూడి గ్రామంలో కొజ్జరపు చందయ్య,వాడపర్తి అప్పారావుల పెంకుట్లి కూలిపోయి నిరాశ్రయులైన వారిని కలిసి ఆర్థికసహాయం చేస్తూ 26 కేజీల బియ్యం పంపణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ, జిల్లా టెలికమ్యూనికేషన్ సలహామండలి సభ్యులు మేకల కృష్ణ, పార్లమెంటరీ కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు, మండపం జనసేన నాయకులు పోలం వెంకటరత్నం, వేల్పుల నరసింహమూర్తి, చాగంటి అప్పారావు, నక్కా నాగేశ్వరావు, వేల్పుల నాగబాబు, ఉటుకూరి రంగా, దాసరి శ్రీను, గుండివిల్లి నూకరాజు, కత్తిపూడి జనసేన నాయకులు బొజ్జ చిన్నా, జీలకర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వాక్ థాన్




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025 సందర్భంగా సంస్థ ఉద్యోగులు రామేశ్వరం పేట జంక్షన్ వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ అవినీతిని నిరోధించడమనేది మనందరి బాధ్యతని, ప్రతి పౌరుడు అవినీతిని అంతమొందించడంలో తమవంతు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఇలా పూనుకున్నప్పుడు అవినీతి భూతాన్ని తరిమికొట్టగలమని, ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజలంతా తమ వంతు కృషిచేసి అవినీతికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా తెలిపారు. చిన్నపిల్లలలో విద్యార్థి దశ నుండి అవినీతి గురించి, దేశ సమగ్రత గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శించిన "అవినీతి వద్దు నిజాయితీ ముద్దు", "అవినీతి సొమ్ము నిలువదు నమ్ము", "చేయి చేయి కలుపుదాం అవినీతిని తరుముదాం" తదితర నినాదాలు పలువురిని ఆకొట్టుకోవడమే కాక ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో మేనేజర్లు నవీన్, కోటేశ్వరరావు, మహేష్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నవంబర్ 7 శుక్రవారం

# రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం

**- కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నిర్వహణ**



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** నవంబర్ 7వ తేదీ (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు, కలెక్టర్ కార్యాలయం ధవళేశ్వరంలోని గ్రా+వా హాల్‌లో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం జరుగనున్నట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన పేట్రన్, వైస్ పేట్రన్, లైఫ్ మెంబర్స్ మరియు లైఫ్ అసోసియేట్ సభ్యులు అందరికీ తెలియజేయున దేమనగా, ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా యూనిట్ చైర్మన్ హోదాలో అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల ఎంపిక జరగను న్నందున, జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన అందరూ తప్పని సరిగా హాజరు కావలసిందిగా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రకటనలో కోరారు.

# సామర్లకోటలో భారీ వర్షం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గురువారం తెల్లవారు జాము నుండి కురుస్తున్న భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యిింది. కుమ్మరవీధి రోడ్ పై పెద్ద ఎత్తున ప్రవహిస్తున్న వర్షపు నీరు వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సామర్లకోట పట్టణ శివారు భాస్కర్ కాలనీ సదాశివ నగర్‌లో భారీ వర్షం కారణంగా భారీగా ప్రవహి స్తున్న వర్షం నీరు చేరింది. స్థానిక సదా శివ నగర్‌లో డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతీ సారీ కాలనీలో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన వస్తుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ కాలనీ సమస్యను గుర్తించి డ్రైనేజ్ వ్యవస్థ కల్పించాలని కోరుతున్నారు.

# ఏలేశ్వరం అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి

- ఎమ్మెల్యే వరుపుల
- పుట్టిన ఊరు ఏలేశ్వరం అని ఈ ఊరిని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం
- పట్టణంలో రోడ్లు డ్రైనేజీలు పార్కు విద్యుత్ సదుపాయాలకి నాలుగు కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేయండి
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మున్సిపల్ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి, రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, విద్యుత్ సదుపాయాల విస్తరణ వంటి మౌలిక వసతుల కల్పన తో పాటు పట్టణాభివృద్ధికి సంబందించిన సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాలని కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, రాజకీయాలను పక్కనబెట్టి ఏలేశ్వరం అభివృద్ధి కోసం అందరు కలసి పని చేయాలి. తన పుట్టిన ఊరు ఏలేశ్వరాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎం.నారాయణ తో మాట్లాడి పాత బీ పీ ఎస్ 2019, ఎల్ ఆర్ ఎస్ కి సంబంధించిన 2020 సంవత్సరాలలో వచ్చిన గ్రాంట్ల ద్వారా 3 కోట్ల రూపాయలను ఏలేశ్వరం మున్సిపాలిటీకి తీసుకురావడంలో కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ పార్టీ ప్రభుత్వం ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి ఏ కోసనా నోచుకోలేదని అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరాభివృద్ధికి విశేషంగా కృషి జరుగుతుందని కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ ఎలియాస్ గోపి సభకు తెలిపారు. ప్రత్యేకంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా ఎన్నికైన 15 నెలలకు మొట్టమొదటి సారిగా నగర పంచాయతీ సాధారణ సమావేశంలో పాల్గొనడం కౌన్సిల్స్ లందరికీ చాలా సంతోషంగా ఉందని అంతేగాక రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రికి ఈ మున్సిపాలిటీ గురించి వివరించి మూడు కోట్ల రూపాయల పాత నిధులను సమకూర్చిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కి కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వైసిపి పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ ప్రస్తుత కౌన్సిలర్ వైస్ చైర్మన్ శిడగం త్రివేణి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కి దుస్సాల్వా కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కౌన్సిల్‌సమావేశంలో వైస్ చైర్పర్సన్ సిడగం త్రి వేణి మరో వైస్ చైర్మన్ మశిర బుజ్జి కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు బోధిరెడ్డి గోపాలకృష్ణ ( గోపి ) పెండ్రా శ్రీను కొనాల వెంకటరమణ అలమండ చలమయ్య కోరాడ రామ లక్ష్మి దేవి రొట్ట చిట్టీ గౌరి సామంతుల హైమావతి మూది నారాయణ స్వామి సుంకర హైమావతి బదిరెడ్డి వెంకటరమణమ్మ యండగుండి నాగబాబు కోఆప్షన్ నెంబర్లు వాగు బలరామ్ దాకమూరి వెంకటరమణ కుమారి మున్సిపల్ కమిషనర్ పి సూర్య ప్రకాశ రావు మేనేజర్ జ్ఞాన ప్రకాష్ ఆర్ ఇ రాజవ్ సెనటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా సీనియర్ అసిస్టెంట్ శేషు రాజు ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కార్మికులను రైతులను ఆదుకోవాలి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఏజెన్సీలో పనులు లేకుండాపస్తులు వున్నకార్మికులను, రైతులను ఆదుకోవాలని భవననిర్మాణం జిల్లా అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు అన్నారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భవన నిర్మాణ కార్మికులు,వ్యవసాయ కూలీలు,హమాలీలు, ఆటో,రిక్షా,ఇతర రంగాల్లో పనిచేసే కార్మికులు వ్యవసాయ,ఉపాధి కూలీలు పనులులేక ఇళ్ళకే పరిమితమయ్యారని వాళ్ళ రోజువారి జీవన విధానం తీవ్రంగా దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఈ నేపథ్యంలో వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రామరాజు గురువారం కోరారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలు ఇతర ఆస్తులు పై అధికారులు సర్వే నిర్వహించే క్రమంలో తుఫాను వలన పనులు లేక ఇళ్లకే పరిమితమై తీవ్రంగా నష్టపోయిన కార్మికులను,వ్యవసాయ,ఉపాధి కూలీలను ఇతర రంగాల కార్మికులను పరిగణలోకి తీసుకొని వారిని ఆదుకునే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. వారు చేసే రోజువారి పనుల మీద వచ్చే కూలి సొమ్ముతో డ్వాక్రా రుణాలు, ఇతర అప్పులు తీర్చవలసిన పరిస్థితి ఉందన్నారు. అలాగే పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. తుఫాను ప్రభావంతో ఏజెన్సీలో ఇంకా వర్షాలు కొనసాగుతున్న దృష్ట్యా కార్మికులు, రైతులు, వ్యవసాయ, ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

# రేపు గోరింటలో 63వ వార్షికోత్సవ ఏకాహం

- శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో పెదరామాలయం వద్ద స్వస్తి శ్రీ ఛాంద్రామన శ్రీ విశ్వవసు నామ సంవత్సర కార్తిక ఏకాదశి పురస్కరించుకుని, నవంబర్ 1వ తేదిన ఏకాదశి సందర్భంగా ఏకాహ భజన కార్యక్రమం నిర్వహించబడునని, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేది శనివారం ఉదయం ఆరు గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఈ ఏకాహ భజన కార్యక్రమం శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం వారి ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు గోవిందవఝల శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో, ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉదయం 5 గంటలకు పుణ్యదంపతులచే పూజా కార్యక్రమలతో ప్రారంభమై ఆరు గంటల నుండి భజన కార్యక్రమం ప్రారంభమగునని ప్రసాదరావు తెలిపారు. ఈ ఏకాహం కార్యక్రమంలో భజన సమాజాలు శ్రీ శివరామబాలభక్త భజన సమాజం (గోరింట), శ్రీ ఓంశక్తి మహిళా భజన సమాజం (గోరింట), శ్రీ కేదారేశ్వరి గాయత్రి మహిళా భజన సమాజం (గుడివాడ, కనపర్తి పెదకాపు బృందం), శ్రీ సీతారామ భజన సమాజం (ఏలిసెట్టి కామరాజు బృందం, కాండ్రకోట), శ్రీ గంగా విఘ్నేశ్వర మహిళా భజన సమాజం (జువ్వల వీరలక్ష్మీ బృందం, ధర్మవరం), శ్రీ షిరిడి సాయి మహిళా భజన సమాజం (గోరింట)లు పాల్గొననున్నాయని ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యులు, హార్మోనియం, డోలక్ వాయిద్య కళాకారులు, మడుగుల శ్రీనివాస్, కుంచె అచ్చారావు, పోతిరెడ్డి బుజ్జి, కుంచె రాజు, భక్తులు గ్రామప్రజలు, గ్రామ నాయకులు పాల్గొననున్నారని ప్రసాదరావు తెలిపారు.

## దెబ్బతిన్న తోటలను పరిశీలించిన ఉద్యాన వన యూనివర్సిటీ శాస్త్రవేతల బృందం



**పెరవలి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న అరటి పంటలను డాక్టర్. వై. ఎస్. ఆర్ ఉద్యాన వన యూనివర్సిటీ శాస్త్రవేతల బృందం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యాన వన శాస్త్రవేతలు డాక్టర్ టి. నాగలక్ష్మి, డాక్టర్ జి.రంగన్న రైతులతో మాట్లాడుతూ ఒక్కో చెట్టు మొదల దగ్గర 100 గ్రాములు యూరియా, 80 గ్రాములు ఎం.ఓ.పి వేయాలని, దుంప కుళ్ళు కి 10 గ్రాములు బ్లీచింగ్ పౌడర్ లీటర్ నీటిలో కలిపి పిచకారి చేయాలని అన్నారు,అలాగే కాకరపర్రు గ్రామంలో కూడా తుఫాను తాకిడికి దెబ్బతిన్న చేలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్. మల్లికార్జున రావు, అరటి పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె రవీంద్ర కుమార్, కొవ్వూరు ఉద్యాన అధికారి డి. సుధీర్ కుమార్, స్థానిక సిబంది రోషిని, ఉద్యానవనశాఖ సిబ్బంది అరవింద్ సాయి, రాణి మరియు రైతులు పాల్గొన్నారు.

## కానూరు పిహెచ్సి ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్ 30 వ తేదీ గురువారం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కె.హేమరాజు ఆధ్వర్యంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామ సచివాలయాలలో ఇటీవల వచ్చిన మొంత తుఫాన్ ప్రభావంతో గ్రామాలలో అధిక వర్షాలు కురిసిన కారణంగా గ్రామంలో అన్నిచోట్ల పంచాయతీ వారి సహకారంతో పారిశుధ్య కార్యక్రమం చేపట్టటం జరిగింది. దానిలో భాగంగా నడుపల్లి గ్రామం నందు వీధులలో బ్లీచింగ్ చల్లించి ఎక్కడ నీరు నిల్వ లేకుండా చేయించటం జరిగింది. ఇదేవిధంగా ప్రతీ గ్రామంలో చేయించటం జరిగింది మరియు ప్రతీ గ్రామంలో ఇంటింటికి ఏ యన్ యమ్, యమ్ యల్ హెచ్ పి, హెల్త్ అసిస్టెంట్ లు మరియు ఆశాలు వెళ్లి ఫీవర్ సర్వే చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి బీర సత్యవేణి రాజు, పంచాయతీ సిబ్బంది సెక్రటరీ టి రాంబాబు, డాక్టర్ కె. హేమరాజు, డాక్టర్ పి.తేజశ్రీ , సి హెచ్ ఓ. కే.జయమణి, యమ్ పి హెచ్ ఈ ఓ. ఏ. రాజమోహన్, సూపెర్వైజర్స్ కే.వి.నాగేశ్వర రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందుగానే రేషన్ పంపిణి

- తహశీల్దార్ వెంకటలక్ష్మీ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందుగానే రేషన్ సరుకుల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో రేషన్ డిపోల ద్వారా నవంబర్ నెలకు గాను కార్డుదారులకు సరుకులు విడుదల చేయడం జరిగిందని, కావున రేషన్ లబ్ధిదారులు రేషన్ సరుకులు తీసుకోవలసినదిగా ఆమె తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్దులకు ఇళ్ళ వద్దనే రేషన్‌ను డీలర్లు అందజేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 65శాతం రేషన్ పంపిణీ చేయడం జరిగిందని, అలాగే మిగతావారికి ఇప్పటివరకు 20శాతం రేషన్ పంపిణీ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. కావున కార్డుదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలుపుతూ ఎక్కడైనా డీలర్లు దుకాణాలు తెరవకపోయినా, సరుకులు ఇవ్వకపోయినా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు.